## అపొస్తలుడైన పౌలు
# తీతుకు వ్రాసిన పత్రిక

ఈ పత్రికను అపొస్తలుడైన పౌలు తన నిజమైన కుమారునిగా సంబోధించిన తీతుకు వ్రాసియున్నాడు. ఈ పత్రికలో పౌలు క్రేతు సంఘము యెడల తీతుకున్న బాధ్యతలను గుర్తుచేస్తూ, సంఘ పెద్దల నియామకమును గూర్చి, సంఘ పరిపాలన గూర్చి తెలియజేసాడు. ఈ పత్రికను పౌలు మాసిదోనియ నుండి గాని, రోమా చెరసాలలోనుండి గాని క్రీ.శ 61-67 మధ్య కాలంలో వ్రాసియుండవచ్చును. ఈ పత్రిక 46వచనములను 3 అధ్యాయములుగా విభజింపబడినది.

### తీతుకు వ్రాసిన పత్రిక-అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-4 | శుభవచనములు |
| 1:5-9 | సంఘపెద్దల నియామకము |
| 1:10-16 | అబద్ధ బోధకులు |
| 2:1-8 | క్రైస్తవ ప్రవర్తన |
| 2:9-10 | దాసులైనవారు తమ యజమానులకు విధేయులుగా ఉండవలెను |
| 2:11-15 | క్రైస్తవ విధులు |
| 3:1-8 | పరిశుద్ధాత్మను ఆయన మన మీద సమృద్ధిగా కుమ్మరించెను |
| 3:9-11 | అవివేకతర్కములు ధర్మశాస్త్రమును గూర్చిన వివాదములు వ్యర్థము |
| 3:12-15 | వీడ్కోలు-సందేశము |



*1*

# THE FIRST EPISTEL OF PAUL TO TITUS

## అపొస్తలుడైన పౌలు
# తీతుకు వ్రాసిన పత్రిక

*This epistle chiefly contains directions to Titus concerning the elders of the Church, and the manner in which he should give instruction; and the latter part tells him to urge obedience to magistrates, to enforce good works, avoid foolish questions, and shun heresies. The instructions the apostle gave are all plain and simple. The Christian religion was not formed to answer worldly or selfish views, but it is the wisdom of God and the power of God.*

## TITUS 1

The apostle salutes Titus. (1-4) Paul, a servant of God, and an
apostle of Jesus Christ, according to the faith of God's elect, and the
acknowledging of the truth which is after godliness; 2 In hope of
eternal life, which God, that cannot lie, promised before the world
began; *3* But hath in due times manifested his word through
preaching, which is committed unto me according to the commandment
of God our Saviour; *4* To Titus, mine own son after the common faith:
Grace, mercy, and peace, from God the Father and the Lord Jesus
Christ our Saviour

## 1వ అధ్యాయము

### శుభవచనములు

దేవుడు ఏర్పరచుకొనినవారి విశ్వాసము నిమిత్తమును, 2 నిత్యజీవమును గూర్చిన
నిరీక్షణతో కూడిన భక్తికి ఆధారమగు సత్యవిషయమైన అనుభవజ్ఞానము నిమిత్తమును,
దేవుని దాసుడును యేసుక్రీస్తు అపొస్తలుడనైన పౌలు, మన అందరి విశ్వాస విషయములో
నా నిజమైన కుమారుడగు తీతుకు శుభమని చెప్పి వ్రాయునది. 3 ఆ నిత్యజీవమును
అబద్ధమాడనేరని దేవుడు అనాది కాలమందే వాగ్దానము చేసెను గాని, ఇప్పుడు మన రక్షకుడైన
దేవుని ఆజ్ఞప్రకారము నాకు అప్పగింపబడిన సువార్త ప్రకటన వలన తన వాక్యమును
యుక్తకాలములయందు బయలుపరచెను. 4 తండ్రియైన దేవునినుండియు మన రక్షకుడైన
క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగునుగాక.

*All are the servants of God who are not slaves of sin and Satan. All gospel truth is according to godliness, teaching the fear of God. The intent of the gospel is to raise up hope as well as faith; to take off the mind and heart from the world, and to raise them to heaven and the things above. How excellent then is the gospel, which was the matter of Divine promise so early, and what thanks are due for our privileges! Faith comes by hearing, and hearing by the word of God; and whoso is appointed and called, must preach the word. Grace is the free favour of God, and acceptance with him. Mercy, the*

*fruits of the favour, in the pardon of sin, and freedom from all miseries both here and hereafter. And peace is the effect and fruit of mercy. Peace with God through Christ who is our Peace, and with the creatures and ourselves. Grace is the fountain of all blessings. Mercy, and peace, and all good, spring out of this.*

The qualifications of a faithful pastor. (5-9) The evil temper and practices of false teachers. (10-16) For this cause left I thee in Crete, that thou shouldest set in order the things that are wanting, and ordain elders in every city, as I had appointed thee 6 If any be blameless, the husband of one wife, having faithful children not accused of riot or unruly. *7* For a bishop must be blameless, as the steward of God; not selfwilled, not soon angry, not given to wine, no striker, not given to filthy lucre; *8* But a lover of hospitality, a lover of good men, sober, just, holy, temperate; *9* Holding fast the faithful word as he hath been taught, that he may be able by sound doctrine both to exhort and to convince the gainsayers. *10* For there are many unruly and vain talkers and deceivers, specially they of the circumcision: *11* Whose mouths must be stopped, who subvert whole houses, teaching things which they ought not, for filthy lucre's sake. *12* One of themselves, even a prophet of their own, said, The Cretians are alway liars, evil beasts, slow bellies. *13* This witness is true. Wherefore rebuke them sharply, that they may be sound in the faith; *14* Not giving heed to Jewish fables, and commandments of men, that turn from the truth. *15* Unto the pure all things are pure: but unto them that are defiled and unbelieving is nothing pure; but even their mind and conscience is defiled. *16* They profess that they know God; but in works they deny him, being abominable, and disobedient, and unto every good work reprobate.

### సంఘపెద్దల నియామకము

5 నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. 6 ఎవడైనను నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, దుర్వ్యాపార విషయము నేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునై యున్నయెడల అట్టివానిని పెద్దగా నియమింప వచ్చును. 7 ఎందుకనగా, అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివలె నిందా రహితుడై యుండవలెను. అతడు స్వేచ్ఛాపరుడును, ముక్కోపియు, మద్యపానియు, కొట్టువాడును, దుర్లాభము అపేక్షించువాడును కాక, 8 అతిథిప్రియుడును, సజ్జన ప్రియుడును స్వస్థబుద్ధి గల వాడును, నీతిమంతుడును, పవిత్రుడును, ఆశానిగ్రహముగలవాడునై యుండి, 9 తాను హితబోధవిషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.

### అబద్ధబోధకులు

10 అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరు బోతులును మోసపుచ్చువారునై యున్నారు. 11 వారి నోళ్లు మూయింపవలెను. అట్టివారు



2



ఉపదేశింపకూడని వాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయు చున్నారు. 12 వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెను – క్రేతీయులు ఎల్లప్పుడు అబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండిపోతులునై యున్నారు. 13 ఈ సాక్ష్యము నిజమే. 14 ఈ హేతువుచేత వారు యూదుల కల్పనాకథలను, సత్యమునుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక, విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము. 15 పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు; వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి. 16 దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు.

*The character and qualification of pastors, here called elders and bishops, agree with what the apostle wrote to Timothy. Being such bishops and overseers of the flock, to be examples to them, and God's stewards to take care of the affairs of his household, there is great reason that they should be blameless. What they are not to be, is plainly shown, as well as what they are to be, as servants of Christ, and able ministers of the letter and practice of the gospel. And here are described the spirit and practice becoming such as should be examples of good works.False teachers are described. Faithful ministers must oppose such in good time, that their folly being made manifest, they may go no further They had a base end in what they did; serving a worldly interest under pretence of religion: for the love of money is the root of all evil. Such should be resisted, and put to shame, by sound doctrine from the Scriptures. Shameful actions, the reproach of heathens, should be far from Christians; falsehood and lying, envious craft and cruelty, brutal and sensual practices, and idleness and sloth, are sins condemned even by the light of nature. But Christian meekness is as far from cowardly passing over sin and error, as from anger and impatience.*

## TITUS 2

The duties which become sound doctrine. (1-8) Believing servants must be obedient. (9,10) But speak thou the things which become sound doctrine: 2 That the aged men be sober, grave, temperate, sound in faith, in charity, in patience. 3 The aged women likewise, that they be in behaviour as becometh holiness, not false accusers, not given to much wine, teachers of good things; *4* That they may teach the young women to be sober, to love their husbands, to love their children, *5* To be discreet, chaste, keepers at home, good, obedient to their own husbands, that the word of God be not blasphemed. *6* Young men likewise exhort to be sober minded. *7* In all things shewing thyself a pattern of good works: in doctrine shewing uncorruptness, gravity, sincerity, *8* Sound speech, that cannot be condemned; that he that is of the contrary part may be ashamed, having no evil thing to say of you. *9* Exhort servants to be obedient unto their own masters, and to please them well in all things; not answering again; *10* Not purloining, but shewing all good fidelity; that they may adorn the doctrine of God our Saviour in all things

# 2వ అధ్యాయము

## క్రైస్తవ ప్రవర్తన

నీవు హితబోధకనుకూలమైన సంగతులను బోధించుము. 2 ఏలాగనగా వృద్ధులు మితానుభవముగలవారును, మాన్యులును, స్వస్థబుద్ధిగల వారును, విశ్వాస ప్రేమ సహనములయందు లోపములేనివారునై యుండవలెననియు, 3 ఆలాగుననే వృద్ధస్త్రీలు కొండెకత్తెలును, మిగుల మద్యపానాసక్తులునై యుండక, 4 ప్రవర్తనయందు భయభక్తులు గలవారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడ కుండునట్లు, యౌవనస్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును స్వస్థబుద్ధిగల వారును పవిత్రులును ఇంట ఉండి పని చేసుకొను వారును మంచివారునై యుండవలెనని బుద్ధిచెప్పుచు, 5 మంచి ఉపదేశము చేయువారునై యుండవలెననియు బోధించుము. 6 అటు వలనే స్వస్థబుద్ధిగలవారై యుండవలెనెనని యౌవనపురుషులను హెచ్చరించుము. 7 పరపక్ష మందుండువాడు మనలనుగూర్చి చెడుమాట ఏదియు చెప్ప నేరక సిగ్గుపడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యముల విషయమై మాదిరిగా కనుపరచు కొనుము. 8 నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనదిగాను నిరాక్షేపమైన హితవాక్యముతో కూడినది గాను ఉండవలెను. 9 దాసులైన వారు అన్ని విషయములయందు మన రక్షకుడగు దేవుని ఉపదేశమును అలంకరించునట్లు, 10 తమ యజమానులకు ఎదురుమాట చెప్పక, ఏమియు అపహరింపక, సంపూర్ణమైన మంచి నమ్మకమును కనుపరచుచు, అన్ని కార్యములయందు వారిని సంతోషపెట్టుచు వారికి లోబడియుండవలెనని వారిని హెచ్చరించుము.

*Old disciples of Christ must behave in every thing agreeably to the Christian doctrine. That the aged men be sober; not thinking that the decays of nature will justify any excess; but seeking comfort from nearer communion with God, not from any undue indulgence. Faith works by, and must be seen in love, of God for himself, and of men for God's sake. Aged persons are apt to be peevish and fretful; therefore need to be on their guard. Though there is not express Scripture for every word, or look, yet there are general rules, according to which all must be ordered. Young women must be sober and discreet; for many expose themselves to fatal temptations by what at first might be only want of discretion. The reason is added, that the word of God may not be blasphemed. Failures in duties greatly reproach Christianity. Young men are apt to be eager and thoughtless, therefore must be earnestly called upon to be sober-minded: there are more young people ruined by pride than by any other sin. Every godly man's endeavour must be to stop the mouths of adversaries. Let thine own conscience answer for thine uprightness. What a glory is it for a Christian, when that mouth which would fain open itself against him, cannot find any evil in him to speak of! Servants must know and do their duty to their earthly masters, with a reference to their heavenly one. In serving an earthly master according to Christ's will, He is served; such shall be rewarded by him. Not giving disrespectful or provoking language; but to take a check or reproof with silence, not making confident or bold replies.*



3



*All is enforced from the holy design of the gospel, which concerns all believers. (11-15) 11* For the grace of God that bringeth salvation hath appeared to all men, *12* Teaching us that, denying ungodliness and worldly lusts, we should live soberly, righteously, and godly, in this present world; *13* Looking for that blessed hope, and the glorious appearing of the great God and our Saviour Jesus Christ; *14* Who gave himself for us, that he might redeem us from all iniquity, and purify unto himself a peculiar people, zealous of good works 15 These things speak, and exhort, and rebuke with all authority. Let no man despise thee.

## క్రైస్తవ విధులు

11 ఏలయనగా, సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై, 12 మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము 13 అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను, భక్తితోను బ్రదుకుచుండవలెనని మనకు బోధించుచున్నది. 14 ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తి గల ప్రజలనుతన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను. 14 వీటినిగూర్చి బోధించుచు, హెచ్చరించుచు, సంపూర్ణాధి కారముతో దుర్బోధను ఖండించుచు నుండుము. నిన్నెవనిని తృణీకరింపనీయకుము.

*The doctrine of grace and salvation by the gospel, is for all ranks and conditions of men. It teaches to forsake sin; to have no more to do with it. An earthly, sensual conversation suits not a heavenly calling. It teaches to make conscience of that which is good. We must look to God in Christ, as the object of our hope and worship. A gospel conversation must be a godly conversation. See our duty in a very few words; denying ungodliness and worldly lusts, living soberly, righteously, and godly, notwithstanding all snares, temptations, corrupt examples, ill usage, and what remains of sin in the believer's heart, with all their hinderances. It teaches to look for the glories of another world. At, and in, the glorious appearing of Christ, the blessed hope of Christians will be complete: To bring us to holiness and happiness was the end of Christ's death. Jesus Christ, that great God and our Saviour, who saves not only as God, much less as Man alone; but as God-man, two natures in one person. He loved us, and gave himself for us; and what can we do less than love and give up ourselves to him! Redemption from sin and sanctification of the nature go together, and make a peculiar people unto God, free from guilt and condemnation, and purified by the Holy Spirit. All Scripture is profitable. Here is what will furnish for all parts of duty, and the right discharge of them. Let us inquire whether our whole dependence is placed upon that grace which saves the lost, pardons the guilty, and sanctifies the unclean. And the further we are removed from boasting of fancied good works, or trusting in them, so that we glory in Christ alone, the more zealous shall we be to abound in real good works.*

# TITUS 3

Obedience to magistrates, and becoming behaviour towards all,
are enforced from what believers were before conversion, and what
they are made, through Christ. (1-7) Good works to be done, and
useless disputes avoided. (8-11)Put them in mind to be subject to
principalities and powers, to obey magistrates, to be ready to every
good work, 2 To speak evil of no man, to be no brawlers, but gentle,
shewing all meekness unto all men. *3* For we ourselves also were
sometimes foolish, disobedient, deceived, serving divers lusts and
pleasures, living in malice and envy, hateful, and hating one another.
*4* But after that the kindness and love of God our Saviour toward man
appeared, *5* Not by works of righteousness which we have done, but
according to his mercy he saved us, by the washing of regeneration,
and renewing of the Holy Ghost; *6* Which he shed on us abundantly
through Jesus Christ our Saviour; *7* That being justified by his grace,
we should be made heirs according to the hope of eternal life.*8* This
is a faithful saying, and these things I will that thou affirm constantly,
that they which have believed in God might be careful to maintain
good works. These things are good and profitable unto men.

## 3వ అధ్యాయము

### క్రైస్తవ ప్రవర్తన – దాని ఆధారము

అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా ఉండవలెననియు,
2 ప్రతి సత్కార్యము చేయుటకు సిద్ధపడియుండవలెననియు, మనుష్యులందరియెడల
సంపూర్ణమైన సాత్వికమును కనుపరచుచు, ఎవనిని దూషింపక, జగడమాడని వారును
శాంతులునై యుండవలెననియు, వారికి జ్ఞాపకము చేయుము. 3 ఎందుకనగా, మనము
కూడ మునుపు అవివేకులమును అవిధేయులమును మోసపోయిన వారమును
నానావిధములైన దురాశలకును భోగములకును దాసులమునైయుండి, దుష్టత్వమునందును
అసూయ యందును కాలము గడుపుచు, అసహ్యులమై ఒకని నొకడు ద్వేషించుచు ఉంటిమి
గాని, 4 మన రక్షకుడైన దేవుని యొక్క దయయు, మానవులయెడల ఆయనకున్న ప్రేమయు
ప్రత్యక్షమైనప్పుడు, 5 మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన
కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన
స్వభావము కలుగజేయుటద్వారాను మనలను రక్షించెను. 6 మనమాయన కృపవలన
నీతిమంతులమని తీర్చబడి, నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులమగుటకై
7 ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తుద్వారా ఆయన మన మీద సమృద్ధిగా
కుమ్మరించెను. 8 ఈ మాట నమ్మదగినది గనుక దేవునియందు విశ్వాసముంచినవారు
సత్క్రియలను శ్రద్ధగా చేయుటయందు మనస్సుంచునట్లు నీవు ఈ సంగతులను గూర్చి
దృఢముగా చెప్పుచుండవలెనని కోరుచున్నాను. ఇవి మంచివియు మనుష్యులకు
ప్రయోజనకరమైనవైయున్నవి గాని







*Spiritual privileges do not make void or weaken, but confirm civil duties. Mere good words and good meanings are not enough without good works. They were not to be quarrelsome, but to show meekness on all occasions, not toward friends only, but to all men, though with wisdom, james 3:13 . And let this text teach us how wrong it is for a Christian to be churlish to the worst, weakest, and most abject. The servants of sin have many masters, their lusts hurry them different ways; pride commands one thing, covetousness another. Thus they are hateful, deserving to be hated. It is the misery of sinners, that they hate one another; and it is the duty and happiness of saints to love one another. And we are delivered out of our miserable condition, only by the mercy and free grace of God, the merit and sufferings of Christ, and the working of his Spirit. God the Father is God our Saviour. He is the fountain from which the Holy Spirit flows, to teach, regenerate, and save his fallen creatures; and this blessing comes to mankind through Christ. The spring and rise of it, is the kindness and love of God to man. Love and grace have, through the Spirit, great power to change and turn the heart to God. Works must be in the saved, but are not among the causes of their salvation.*

Directions and exhortations. (9-15) But avoid foolish questions,
and genealogies, and contentions, and strivings about the law; for
they are unprofitable and vain. 10 A man that is an heretick after the
first and second admonition reject; 11 Knowing that he that is such
is subverted, and sinneth, being condemned of himself. 12 When I
shall send Artemas unto thee, or Tychicus, be diligent to come unto
me to Nicopolis: for I have determined there to winter. 13 Bring Zenas
the lawyer and Apollos on their journey diligently, that nothing be
wanting unto them. 14 And let ours also learn to maintain good works
for necessary uses, that they be not unfruitful. 15 All that are with
me salute thee. Greet them that love us in the faith. Grace be with
you all. Amen.

9 అవివేకతర్కములును వంశావళులును కలహములును ధర్మశాస్త్రమును గూర్చిన
వివాదములును నిష్ ప్రయోజనమును వ్యర్థమునై యున్నవి గనుక వాటికి దూరముగా
ఉండుము. 10 మతభేదములు కలిగించు మనుష్యునికి ఒకటి రెండుమారులు బుద్ధి చెప్పిన
తరువాత వానిని విసర్జించుము. 11 అట్టివాడు మార్గము తప్పి తనకు తానే శిక్ష
విధించుకొనినవాడై పాపము చేయుచున్నాడని నీ వెరుగుదువు.

### వీడ్కోలు – సందేశము

12 నీకొపొలిలో శీతకాలము గడపవలెనని నేను నిర్ణయించుకొన్నాను గనుక నేను
అర్తెమానైనను తుకికునైనను నీ యొద్దకు పంపినప్పుడు అక్కడికి నాయొద్దకు వచ్చుటకై
ప్రయత్నము చేయుము. 13 ధర్మశాస్త్రవేదియైన జేనాను అపొల్లోనును శీఘ్రముగా
సాగనంపుము; వారికేమియు తక్కువ లేకుండ చూడుము. 14 మనవారును నిష్ఫలులు
కాకుండు నిమిత్తము అవసరమునుబట్టి సమయోచితముగా సత్ క్రియలను శ్రద్ధగా చేయుటకు
నేర్చుకొనవలెను. 15 నాయొద్ద ఉన్నవారందరు నీకు వందనములు చెప్పుచున్నారు.
విశ్వాసమునుబట్టి మమ్మును ప్రేమించువారికి మా వందనములు చెప్పుము. కృప మీ
అందరికి తోడై యుండును గాక.